

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

బుధవారం 22 అక్టోబర్ 2025 పేజీలు 8


## ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా

# మెగా జాబ్‌మేళా

- మెగా జాబ్‌మేళాలో పాల్గొన్న 200కు పైగా కంపెనీలు
- నిరుద్యోగ నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి
- ప్రభుత్వం ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా
- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



ఏర్పాట్ల గురించి అధికారులతో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్,మేజర్‌న్యూస్ః నిరుద్యోగ యువతీయువకులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ఈ నెల 25న నియోజకవర్గ కేంద్రంలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 25వ తేదీన పట్టణంలో నిర్వహించనున్న మెగా జాబ్‌మేళాకు సంబంధించి విజ్ఞాన్ పాఠశాల, స్వర్ణవేదిక పంక్షన్‌లో ఏర్పాట్లను రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ నిర్మూలనకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని, ప్రభుత్వపరంగా ఇప్పటికే 70 నుండి 75 వేల ఉద్యోగ నియమాకాలు పూర్తి చేయడంతో పాటు తాజాగా గ్రూప్ -1,2 ఉద్యోగ నియమాకాల పత్రాలను సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా అందచేశామన్నారు. లైసెన్స్‌డ్ సర్వే యర్‌లను నియమించబోతున్నట్లు ఆయన తెలిపారు. మిగతా 2లో

## వర్షం వస్తే ప్రజల ఇబ్బందులు వర్ణనాతీతం

– చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు



రహదారిపై నిల్చిన వరదనీరు

నార్కెట్‌పల్లి,మేజర్‌న్యూస్ః మండల కేంద్రంలోని నల్లగొండ జిల్లా క్రాస్‌రోడ్డు వద్ద మురుగు కాల్వల్లోకి నీరు సక్రమంగా పోకపోవడంతో రోడ్డుపై ప్రవహిస్తున్న మండల స్థాయి అధికారులు పట్టించుకోపోవడం బాధ్యత రహితంగా కనిపిస్తుంది. ప్రధానరహదారి వెంబడి పాదా చారులు, ద్విచక్రవాహనదారులు ముక్క మూసుకుని వెళ్తూ అధికారుల నిర్లక్ష్యంపై మండి పడుతున్నారు. ప్రత్యేక అధికారి ఉన్నాడా లేడా అర్థం కావడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటి కైన అధికారులు మురుగునీరు రహదారిపై నిల్వ లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# పోలీసు త్యాగాలు చిరస్మరణీయం

- సమాజంలో రోజురోజుకి పోలీసు బాధ్యత పెరుగుతుంది : జిల్లా కలెక్టర్
- ప్రశాంత సమాజం పోలీసుల త్యాగఫలితమే : జిల్లా ఎస్పీ
- పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ
- పోలీసు అమరవీరుల స్థూపానికి నివాళులు





సూర్యాపేట ప్రతినిధి, అక్టోబర్21, మేజర్‌న్యూస్ : పోలీసుల త్యాగాలు చిరస్మరణీయమని.. రోజురోజుకు సమాజంలో పోలీసుల బాధ్యత మరింత పెరిగిపోతుందని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్‌అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్మరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎస్పీలు హాజరై పోలీసు అమరవీరుల స్తూపం వద్ద అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఇళ్ల స్థలాల పట్టాలు అందజేశారు. పిల్లల చదువుల ఖర్చులకు గాను జిల్లా కలెక్టర్‌నిధుల నుంచి ఆర్థిక సహాయం జిల్లా కలెక్టర్ అందజేశారు. గత సంవత్సర కాలంలో దేశ వ్యాప్తంగా శాంతి భద్రతల రక్షణ ప్రజల రక్షణలో విధులు నిర్వర్తిస్తూ అసాంఘిక శక్తుల చేతుల్లో అమరులైన 191 మంది పోలీసు జవాన్లను స్మరించుకున్నారు. మిగతా 2లో



దేవరకొండ మేజర్ న్యూస్: దేవరకొండ మండలం లోని మంగళవారం ముదిగొండ గ్రామంలో ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ 1% డ%2 విభాగాల ఆధ్వర్యంలో ముదిగొండ కమలాపురం మధ్యలో ఉన్న బ్రిడ్జికి ఇరువైపులాచెట్లను తొలగించి వర్షాలకు పేరుకుపోయిన మట్టిని చెత్తను ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా ఎం కె ఆర్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఐదు రోజుల ప్రత్యేక శిబిరం లో భాగంగ శ్రమదానంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంల గ్రామపంచాయతీ సెక్రటరీ సతీష్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ మకట్లాల్, ఎస్.కె అరీఫా ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు

# పోలీసు త్యాగాలు చిరస్మరణీయం

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాధ్యతలకు అనుగుణంగా పోలీసులు జిల్లాలో బాధ్యతగా విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. దేశంలో రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా జీవించాలి అంటే పోలీసు సిబ్బంది త్యాగాలు చేయక తప్పదన్నారు. పోలీసు విధులకు సహకరిస్తూ వారి కుటుంబాలకు కూడా త్యాగాలు చేస్తున్నాయన్నారు. అమరులైన పోలీసులందరికీ ఘనంగా శ్రద్ధంజలి తెలుపుతున్నాన్నారు. ఎస్పీ నరసింహ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం నేరస్తుడి దాడిలో అమరుడైన ప్రమోద్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రజల తరపున జిల్లా పోలీసు శాఖ తరపున ఘన నివాళులర్పించారు. శాంతిభద్రతలను కాపాడడంలో పోలీసులు ప్రాణాలను లెక్క చేయకుండా పనిచేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా అక్టోబర్31వ తేదీ వరకు పోలీస్ ఫ్లాగ్‌డే కార్యక్రమాల్లో ప్రజలు , అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యార్థులందరూ భాగస్వాములై అమరవీరులకు నివాళులర్పించాలని కోరారు. స్మృతి పరేడ్‌కమాండర్‌గా ఆర్ఎస్ఐ అశోక్ వ్యవహరించగా జిల్లా అదనపు ఎస్పీ రవిందర్‌రెడ్డి 191 మంది అమరవీరుల పోలీసు అమరుల పేర్లను స్మరించారు. కార్యక్రమంలో డీఎస్పీలు ప్రసన్నకుమార్, నర్సింహ్మాచారి, రవి, ఏవో మంజుభార్గవి, పోలీసు అమరవీరుల కుటుంబాలు, సీఐలు శివశంకర్, రాజశేఖర్, నాగేశ్వరరావు, నరసింహరావు, వెంకటయ్య, రామకష్ణారెడ్డి, ప్రతాప్, అధ్యక్షలు రాంచందర్‌గౌడ్, ఆర్ఎస్ఐ లు అశోక్, సురేష్, సాయిరాం, రాజశేఖర్‌తదితరలు పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా

# మెగా జాబ్‌మేళా

**మొదటిపేజీ తరువాయి...** నానాటికి పెరుగుతున్న నిరుద్యోగ సమస్య దేశానికి ఒక సవాల్‌గా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎదురైన అతిపెద్ద సమస్య నిరుద్యోగ సమస్య మాత్రమేనని దీని పరిష్కారానికై ప్రత్యేక చొరవ తీసుకుని పరిశ్రమల శాఖకు అనుబంధంగా ఏర్పాటు అయిన డిజిటల్ ఎంప్లాయింట్ ఎక్చేంజ్ ఆఫ్ తెలంగాణతో పాటు సింగరేణికాలరీస్ యజమాన్యంతో సంప్రదించి భారీ స్థాయిలో మెగా జాబ్‌మేళాఉ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు ఈ మెగా జాబ్‌మేళాలో పాల్గొనేందుకు 205 పైగా కంపెనీలు రిజిస్ట్రేషన్ చేసుకోగా 9500 పైగా నిరుద్యోగులు జాబ్‌మేళాలో పాల్గొనేందుకు తమ తమ పేర్లను నమోదు చేసుకున్నారని ఆయన తెలిపారు. అటు కంపెనీల సంఖ్య, ఇటు జాబ్‌మేళాకు హాజరయ్యే వారి సంఖ్య కూడా పెరగవచ్చని ఆయన తెలిపారు. విశాఖ అస్బెస్టాస్ వంటి పేరుగాంచిన పరిశ్రమలతో తానే స్వయంగా మాట్లాడి ఆహ్వానించడంతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని పరిశ్రమలు జాబ్‌మేళాకు హాజరై వారి వారి కంపెనీలలో ఖాళీలను పట్టి నియమాకాలు జరిపేందుకు అంగీకరించాయి అన్నారు. పట్టణ ప్రాంతాల వారితో పోల్చి చూసినట్లయితే గ్రామీణ ప్రాంతాత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు అంతంత మాత్రంగానే లభిస్తున్నాయని గమనించి ఈ మెగా జాబ్‌మేళా ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. 200 కు పైగా పరిశ్రమలు ఈ జాబ్‌మేళాలో పాల్గొనబోతున్నందున గ్రామీణ ప్రాంతాలలో అవకాశాలు లేక ఉపాధి కోసం నిరీక్షిస్తున్న యువతీ యువకులు ఈ జాబ్‌మేళాలో పాల్గొనేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ యంత్రాంగం ఒక యజ్ఞంలా పనిచేయాలని ఆయన కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గాను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెగా జాబ్ మేళాలో పాల్గొనేందుకు గ్రామీణ యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమతమ అర్హతలకు తగిన ఉద్యోగ అవకాశాలకై పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి ఉన్నత చదువులు చదివించిన తల్లిదండ్రుల కళ్లల్లో వెలుగులు నింపేందుకు ఉద్దేశించబడిన మెగాజాబ్ మేళా నిరుద్యోగులకు ఒక వేదికంగా మారనుందని వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలువె మెరుగుపరుచుకోవాలని యువతీ,యువకులను కోరారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెంట ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహా పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్

భువనగిరి ప్రతినిధి మేజర్ న్యూస్ : భువనగిరి మండలం, గౌస్ నగర్, వలిగొండ మండలం మాందాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించి గ్రామానికి ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, గ్రామంలో ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని . అవి ఏ దశలల్లో ఉన్నాయని తెలుసుకున్నారు. ఇప్పటివరకు పూర్తయిన నిర్మాణ పనులకు లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. స్లాబ్ దశ పూర్తి అయినా ఇంటిని పరిశీలించారు. ఇప్పటి వరకు అన్ని బిల్లులు వచ్చాయా లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు .మిగతా పనులు కూడా పూర్తి చేసుకొని త్వరగా గృహప్రవేశం చేసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

### పరిమితి మించి కూలీలను ఎక్కించుకున్న నాలుగు ఆటోలు సీజ్



హాలియా మేజర్ న్యూస్ : శరత్ చంద్ర పవార్ IPS, యస్.పి నల్లగొండ ఆదేశాల మేరకు హాలియా పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై సాయి ప్రశాంత్ తన సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారూ. ఈ డ్రైవ్‌లో పరిమితికి మించి కూలీలను ఎక్కించుకున్న 4 ఆటోలు సీజ్ చేసినారూ. ఆటోలకు ఇన్సూరెన్స్, లైసెన్స్ లేకుండా నడుపుతున్నట్లు గుర్తించాము. పరిమితికి మించి ప్రయాణికులు తీసుకువెళ్లే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజలందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి భద్రంగా ప్రయాణించండి. లేనిచో కఠిన చర్యలు తప్పవు.

# ఘనంగా దీపావళి సంబరాలు



భూదాన్ పోచంపల్లి మేజర్ న్యూస్: భూదాన్ పోచంపల్లి మండల మరియు పురపాలక కేంద్రంలో సోమవారము దీపావళి సంబరాన్ని ఘనంగా జరుపుకున్నారు . ఈ సందర్భంగా వ్యాపారస్తులు ,గృహాలలో రంగురంగుల పూలతో అలంకరించుకొని లక్ష్మి దేవి పూజలను ఘనంగా నిర్వహించారు. చిన్న పెద్ద అందరూ కలిసి బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుతూ దీపావళి వేడుకను జరుపుకున్నారు.

## పుష్కర్ణి చెంతగల ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరి కొండ మేజర్ న్యూస్. యాదాద్రి పుణ్యక్షేత్రంలో మంగళవారం నిత్యారాధనలతో పాటు క్షేత్రపాలకుడైన ఆంజనేయ స్వామిని కొలుస్తూ ఆకు పూజ పర్వాలను శాస్త్రో క్తంగా నిర్వహించారు. యాదాద్రి కొండ పై అనుబంధ శివాలయం చెంతన ఉన్న క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి ఆకు పూజను ఘనంగా నిర్వహించారు. హనుమంతుడిని సింధూరంతో అలంకరించి అభిషేకించారు. తమలపాకులతో అర్చించి లలితాపారాయణం చేశారు. ఆంజనేయస్వామికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటి పండ్లను నైవేధ్యంగా సమర్పించారు. ఈ పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

### పోలీస్ అమరవీరుల సంస్మరణ సభలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట మేజర్ న్యూస్. యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీరామ్ విలాస్ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,ఏసీపీ శ్రీనివాస్ నాయుడు పాల్గొన్నారు. ఈసంధర్భంగా పోలీస్ స్టేషన్ నుండి ర్యాలీ నిర్వహించి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని పోలీసుల అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మారువలేనివి అన్నారు.. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన శ్రీరామ్ విలాస్ వీరికి అభినందనలు తెలిపారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : జిల్లా కలెక్టర్ హనుమంతరావు



వలిగొండ మేజర్ న్యూస్ : లిమండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేసి ఎంత మంది విద్యార్థులు ఉన్నారని . ప్రస్తుతం 10 వ తరగతిలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారని సిలబస్ ఎంత వరకు పూర్తి అయిందని స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుని అడిగి తెలుసుకున్నారు. 10 వ తరగతి సోషల్ క్లాస్ ను కలెక్టర్ విద్యార్థులతో కలిసి సమీక్షించారు అనంతరం విద్యార్థుల చేత ఇండియా మ్యాప్ వేయించారు. విద్యార్థులు అందరూ ఇప్పటి నుండి వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలి అన్నారు. ఈ సంవత్సరం కూడా ఈ స్కూల్ లో 100% ఉత్తీర్ణత సాధించాలని, జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. ఎక్కువ మార్కులు వచ్చిన వారికి సైకిల్స్ బహుమతి గా ఇవ్వడం జరుగుతుందని . అలాగే మీ తల్లిదండ్రులను కూడా సన్మానించడం జరుగుతుంది అని తెలిపారు

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి : మాజీ ఎమ్మెల్యే





భువనగిరి ప్రతినిధి మేజర్ న్యూస్ :జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ను గెలిపించాలని మంగళవారం భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొని ప్రచారం నిర్వహించారు కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దళారుల మోసాలకు దూరంగా ఉండండి

**కొనుగోలు కేంద్రాల ద్వారానే ధాన్యం విక్రయించండి: మొగులగాని మల్లేశం**



ఆలేరు మేజర్ న్యూస్: యాదాద్రి భువనగిరి జిల్లా కొలనుపాక గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ మొగులగాని మల్లేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ రైతులు చాలా శ్రమతో పంట పండిస్తారు. ఆ శ్రమ వృథా కాకుండా ఉండాలంటే ప్రభుత్వ కేంద్రాల వద్దనే అమ్మాలనీ,మధ్యవర్తుల మాయమాటలకు లోనై నష్టపోవద్దు అని,ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకువచ్చే ముందు ఇంటి వద్దే పూర్తిగా ఆరబోసి,తేమ శాతం తగ్గించేలా చూసుకోవాలని తెలిపారు. మట్టి,రాళ్ళు,తాలు కలిసిపోకుండా జాగ్రత్త పడితేనే రైతులకు క్వింటాలుకు సరైన ధర లభిస్తుందనీ, ఏ గ్రేడు పంటకు ?2,389,సాధారణ రకానికి ?2,369 ధర అందుతుందని వివరించారు. అలాగే కొనుగోలు కేంద్రంలో ఏవైనా సమస్యలను ఎదురైతే వెంటనే కొనుగోలు నిర్వాహకులకు తెలియజేయాలని సూచించారు. తొందరపడి దళారులకు పంట అమ్మితే రైతులు మోసపోయే ప్రమాదం ఉంది. అందువల్ల కేంద్రాల ద్వారానే లావాదేవీలు జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోతే మైసయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు,మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య,పిఎసిఎస్ డైరెక్టర్ మల్లేష్,నాయకులు గాదె సోమిరెడ్డి,చాడ రాజు,దూడల రమేష్,బండపల్లి మహేష్,రమేష్,రైతులు,హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల కోసం రూ.5 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి : పెబ్బేటి శంకర్



**పెద్దకొత్తపల్లి సూర్య న్యూస్:** తెలంగాణ మత్స్యకారుల మత్స్యకార్మిక సంఘం ఆవిర్భవించి నేటితో 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన జిల్లా కన్వీనర్ పెబ్బేటి శంకర్ మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం రూ.5 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి. ప్రతిమత్స్య సొసైటీ అకౌంట్‌లో రూ.10 లక్షలు జమ చేయాలి. అని డిమాండ్ చేశారు. అక్టోబర్ 23న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిల్వర్ జూబ్లీ వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా జరపనున్నట్లు తెలిపారు.మత్స్యకారుల జీవన భద్రత, ఇన్సూరెన్స్, ఉచిత చేప పిల్లల పంపిణీ, మహిళలకు సొసైటీలు, వాహనాలు, రుణాలు వంటి అంశాల్లో సంఘం నిరంతరంగా పోరాడి విజయాలు సాధించిందని శంకర్ పేర్కొన్నారు. తెలంగాణలో 8లక్షల కుటుంబాలు, దేశవ్యాప్తంగా 3 కోట్ల కుటుంబాలు మత్స్య వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నప్పటికీ ప్రభుత్వాలు ఈ వృత్తిని నిర్లక్ష్యం చేస్తున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గువ్వలి లక్ష్మయ్య, గడిగోపుల ఎల్లయ్య, ఒప్పేటి శివుడు, అమ్మపెల్లి చిన్నశివుడు, కొండ స్వామి, కె.నిరంజన్, పెబ్బేటి రాముడు, గువ్వల బీరయ్య, గడ్డం శివుడు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో ఘనంగా దీపావళి వేడుకలు



**కల్వకుర్తి సూర్య న్యూస్:** కల్వకుర్తి పట్టణంలో డీడబ్ల్యూఓ, ప్రజల భాగస్వామ్య సంస్థ (పీబీఎస్)ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో దీపావళి వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమ నిర్వాహకులు పి.వెంకటయ్య, వృద్ధాశ్రమ కో-ఆర్డినేటర్ బీ.పద్మ, వృద్ధులు, వివిధ రకాల సురబాణాలు, ఇతర టపాసులు పేల్చారు. ధ్వని కాలుష్యం లేని సురబాణాలను, ఇతర టపాసులను కాల్చి వృద్ధులు ఆనందం వ్యక్తం చేశారు. అంతకు ముందుదీపావళిని పురస్కరించుకొని వృద్ధులకు దుప్పట్లు, పండ్లను నిర్వాహకులు పీ.వెంకటయ్య, వృద్ధాశ్రమ కో-ఆర్డినేటర్ బీ.పద్మలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ సురేష్



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని పెద్దొడ్డి, మల్దకల్ నందు మండల ప్రజా పరిషత్, ప్రాథమిక ఎస్సీ పాఠశా లను మంగళవారం మండల విద్యాధికారి జి. సురేష్ సందర్శించారు. పాఠశాలలో ఉపాధ్యాయుల బోధనను, విద్యార్థుల నైపుణ్యాలను మధ్యాహ్న భోజనంను పరిశీలించి, ఉపాధ్యాయులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ సురేష్ మాట్లాడుతూ: ప్రతి విద్యార్థికి రెండు జతల పాఠశాల యూనిఫాములు అందజేయాలని, విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు వచ్చే విధంగా టీచర్లు చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆధార్ అప్డేట్ చేయాలని విద్యార్థులకు చెందిన వర్క్‌బుక్‌లను కచ్చితంగా కరెక్షన్ చేయాలని, ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటించవలెనని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటయ్య, నాగరాజు, పద్మజ పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండల విద్యాధికారి (ఎంఈఓ) చంద్రశేఖర్ మండల పరిధిలోని పలు ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. అయ్యవారిపల్లి, గువ్వలోనిపల్లి, పిరట్వాన్పల్లి గ్రామాల ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన ఆయన విద్యార్థుల హాజరు శాతం, నైపుణ్య సామర్థ్యాన్ని పరిశీలించారు.మధ్యాహ్న భోజన నాణ్యతను, శానిటేషన్ సదుపాయాలను కూడా పరిశీలించిన ఎంఈఓ, విద్యార్థుల చదువుపై మరింత శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల్లో అభ్యాస నైపుణ్యాలను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాల నిర్వహణలో పారదర్శకత పాటించాలని ఆదేశించారు.

## పోలీసుల సేవలు మరువలేనివి : జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్





**గద్వాల్ ప్రతినిధి సూర్యా న్యూస్:** విధి నిర్వహణలో భాగంగా సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు, నిరంతరం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోలీసులు చేస్తున్న సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గద్వాల పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పీ శ్రీనివాసరావు, గద్వాల, అలంపూర్ ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, విజయుడుతో కలిసికలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మనదేశం లోని లడక్, సియాచిన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించిన చైనా సైనికుల ఎత్తుగడలను తిప్పికొట్టేందుకు 1959 అక్టోబర్ 21న పంజాబ్ కు చెందిన డిఎస్పి కరం సింగ్ నేతృత్వంలోనే మన బలగాలు పోరాటం చేయగా పదిమంది జవాన్లు వీర మరణం పొందారన్నారు. వీరి త్యాగాలతో పాటు విధి నిర్వహణలో ఏటా కేంద్ర, రాష్ట్రాలకు చెందిన వివిధ పోలీస్ బలగాల వీర మరణాన్ని స్మరించుకుంటూ ప్రతి ఏటా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. వ్యక్తిగత జీవితం కన్నా సమాజ శ్రేయస్సు పరమావధిగా భావిస్తూ నిత్యం ప్రజా సేవలో మమేకమయ్యే పోలీసులు ఉన్నందునే మనమంతా ప్రశాంతంగా జీవించ గలుగుతున్నా మన్నారు. పండుగలు, ఇతర సెలవు రోజుల్లోనూ విధి నిర్వహనే కర్తవ్యం గా శ్రమించే పోలీసులు మనకెంతో గర్వకారణం అన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఏటా అసాంఘిక శక్తులతో ఎదురొడ్డి పోరాడే క్రమంలో ఎంతోమంది పోలీసుల ప్రాణ త్యాగాల వలన మన సమాజం స్వేచ్ఛ వాయువులు పీలుస్తోందని తెలిపారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన సమయం నుంచి ఇప్పటిదాకా దేశంలో 45 వేల మందికి పైగా వివిధ హెూదాల్లో పనిచేస్తున్న పోలీసులు విధి నిర్వహణలో ప్రాణత్యాగాలు చేసినట్లు పేర్కొన్నారు. మన రాష్ట్రంలోనూ పలువురు ఎస్పీలు, వివిధ హెూదాల్లో పనిచేసిన పోలీస్ అధికారులు తీవ్రవాదుల, అసాంఘిక శక్తులతో పోరాడే క్రమంలో ప్రాణాలు కోల్పోయారన్నారు. వీరందరికీ జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ యంత్రాంగం తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఈ ఏడాది విధి నిర్వహణలో దేశవ్యాప్తంగా ప్రాణాలు కోల్పోయిన 191 మంది వివిధ బలగాల పోలీసుల పేర్లను అధికారులు చదివి వినిపించారు. అనంతరం పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద కలెక్టర్ తో పాటు ఇతర అతిథులు పుష్పగుచ్చాలు ఉంచి పోలీస్ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలు, డ్రగ్స్, ట్రాఫిక్ నియంత్రణ, పోలీసు డాగ్స్, భరోసా కేంద్రాల సేవలు, బీడీ టీం, ఆయుధ ప్రదర్శనలు, పోలీస్ కళాబృందాలు, మొబైల్ ఫోరెన్సిక్ వాహనాల పనితీరుపై ఏర్పాటుచేసిన ప్రదర్శనలను ముఖ్య అతిథులు, విద్యార్థులు తిలకించారు. ఇటీవల నిజాంబాద్ జిల్లాలో విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి అలంపూర్ ప్రాంతానికి చెందిన తిమ్మప్ప అనే వ్యక్తి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించి, చెక్కును కలెక్టర్ బి.ఎం.సంతోష్‌కు అందజేశారు. నిర్వహించిన రక్తదాన శిబిరంలో పలువురు పోలీసులు, పౌరులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి శంకర్, డిఎస్పి మొగిలయ్య, సిఐలు, ఎస్సైలు, ఇతర పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## అభివృద్ధి మాటున విధ్వంసం. మబ్బుగుట్టలు మాయం: సతీష్ యాదవ్




**వనపర్తి టౌన్ సూర్య :** వనపర్తి జిల్లాలో అభివృద్ధి మాటున మబ్బు గుట్టను మాయం చేస్తున్నారని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి లో పీర్ల గుట్ట వెనకాల మబ్బు గుట్టలను మట్టి బకాసురులు మొత్తానికి.. మొత్తం దోచుకెళ్లారు, గత సంవత్సర కాలంగా పలు పత్రికలు వార్తలు రాస్తున్నా, ప్రజా సంఘాలు ఫిర్యాదు చేసినా... దున్నపోతుల మీద వర్షం పడ్డట్లు సంబంధిత అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోవడం లేదు, సరి కదా అభివృద్ధి కోసం అంటూ నీతులు వల్లిస్తున్నారు తప్ప... నీలువరించడం లేదు. మైనింగ్ ఏ.డి దాని రాయల్టీ ఎక్కడ కట్టారు ఎంత కట్టారో ప్రజలకు వివరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈరోజు కొందరు ప్రజలు తమ కాలనీలో వర్షంతో మట్టి రోడ్లు కొట్టుకుపోయాయి మట్టి కావాలి అని, రాయల్టీ ఎంత కట్టాలో చెప్పాలి అని అడిగితే రూల్స్ ఒప్పుకోవు అన్నారు. మరి దోపిడీ అయితుంది కదా అని మైనింగ్ డీ.డిని అడిగితే, రెవెన్యూ శాఖ పైకి నెపం నెట్టి ఫోన్ పెట్టేశారు. దీన్నిబట్టి లోలోపల లంచాలు తింటూ గుట్టలు మాయం చేస్తున్నారు తప్పితే, ప్రభుత్వ ఆదాయానికి మాత్రం గండి కొడుతున్నారు. లంచాలతో పాటు నెలకు టాంచన్‌గా జీతాలు తీసుకుంటున్నారు తప్ప ఎవ్వరూ ఏ పని సక్రమంగా చేయడం లేదని తెలుస్తుంది. ఇందులో ఎమ్మార్వోని పోలీసులను బాధ్యులను చేసి మాట్లాడుతున్న డిడి. వారే సమాధానం చెప్పాలి.

## డీఎస్పీగా ఎంపికైన సబిరెడ్డి సుదీప్ రెడ్డిని ఘనంగా సన్మానించిన ఎస్పీ



**వనపర్తి టౌన్ సూర్య :** వనపర్తి జిల్లాకు గర్వకారణంగా నిలిచిన గ్రూప్-1 విజేత సబిరెడ్డి సుదీప్ రెడ్డి ఇటీవల వెలువడిన ఫలితాల్లో డీఎస్పీ హెూదాకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సుదీప్ రెడ్డి గారు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్. గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ గారు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, భవిష్యత్తు సేవల కోసం శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... పోలీసు సేవ ప్రజల నమ్మకాన్ని గెలుచుకునే సదవకాశం. విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా, క్రమశిక్షణతో, సేవాభావంతో ప్రజలకు సేవ చేయడం ద్వారానే నిజమైన గౌరవం లభిస్తుంది. పోలీసు అధికారిగా మీరు రాబోయే కాలంలో ప్రజలలో విశ్వాసాన్ని నెలకొల్పి, శాఖకు గౌరవం తీసుకురావాలని కోరుకుంటున్నాను. అలాగే యువత కష్టపడి సాధించిన విజయాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మనం చేసే ప్రతి నిర్ణయం ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేస్తుంది కాబట్టి, బాధ్యతతో పని చేయాలి.మీ విజయాలు మరిన్ని యువతకు ప్రేరణగా నిలవాలని భవిష్యత్తు సేవల కోసం శుభాకాంక్షలు ఎస్పీ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ ఉమామహేశ్వరరావు, పోలీసు సిబ్బంది, మరియు సబిరెడ్డి సుదీప్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి ఆలయంలో అమావాస్య పూజలు



**మల్దకల్ సూర్య న్యూస్:** ఆదిశిల క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి మొక్కులు సమర్పించుకున్నారు. ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో దేవాలయ సిబ్బంది భక్తులకు అందుబాటులో ఉండి సేవలందించారు. ఈ సందర్భంగా దేవాలయ ఆవరణలో గజేంద్రమోక్షం హరికథ కాలాక్షేపం ను భాగవతార్ హెచ్ఎం సుధాకర్ ఆలపించగా తబలా బండలయ్య సహకారం అందించారు. గతంలో హరికథ వినడానికి సుధీర్ ప్రాంతాల నుండి వచ్చేవారని కాలక్రమేణ హరికథకు ఆదరణ తగ్గిందన్నారు. ప్రతి అమావాస్య రోజున శ్రీ తిమ్మప్ప స్వామి క్షేత్రంలో హరికథ గానం ఉంటుందని సుధాకర్ తెలిపారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు గద్వాల కాకతీయ టెక్నో స్కూల్ వారు అన్నదానం చేశారు. రాత్రి సమయంలో భక్తులకు భజన పరులకు శివ శివాని హై స్కూల్ శాంతినగర్ వారు అన్నదానం నిర్వహించారు.

# అన్నదాన కార్యక్రమం

హుజూర్‌నగర్‌టౌన్,మేజర్‌న్యూస్‌: వాసవిక్లబ్, వనిత క్లబ్ లెజెండ్ హుజూర్‌నగర్ వారి ఆధ్వర్యంలో మంగళవారం అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గెల్లి అప్పారావు జ్ఞాపకార్థం దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని గరిణె అరుణకుమారి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి, ఉప్పల రామనరేష్,వాసవిక్లబ్ అధ్యక్షులు కరాలపాటి పాపారావు, వీరవెల్లి వెంకటేశ్వర్లు, ఉప్పల వెంకటేశ్వర్లు, ఝాన్సీరాణి వెంకటేశ్వర్లు, తిపిరిశెట్టి ప్రవళిక, హరీష్, కొండా లీల, చేపూరి నరసింహారావు,మట్టపల్లి శ్రీమన్నారాయణ, పారేపల్లి సత్యనారాయణ, కాలంగి చిన్న నరసింహారావు, పెండ్యాల నాని, కనకమర్లపూడి ఆదినారాయణ,దోర్నాల దయాకర్, ఉప్పల రమేష్, చిల్లంచర్ల ఆనంద్, బూరుగు శ్రీనివాసరావు, గుడిపాటి ప్రవీణ్‌కుమార్, రాజేశ్వరీ,దాసా నాగేశ్వరరావు, గెల్లి పురుషోత్తం, సోమిశెట్టి స్రవంతి,చల్లా నిత్యశ్రీ, భూపతి శృతి, పావని, శ్యామల,సరస్వతీ,పొట్టుముత్తు సోమలక్ష్మి, మానస పాల్గొన్నారు.

# నిబంధనలను తుంగలో తొక్కిన బాణాసంచా వ్యాపారులు

- బాణాసంచా దుకాణాదారుల దందా
- సంబంధిత అధికారులకు లక్షల్లో ముడుపులు
- అధికారుల పర్యవేక్షణ కరువు






నేరేడుచర్ల,మేజర్‌న్యూస్‌: దీపావళి పండుగ సందర్భంగా నేరేడుచర్లలో బాణాసంచా దుకాణాదారులు నిబంధనలను తుంగలో తొక్కి వీధుల్లో, నివాసాల మధ్య టపాసుల వ్యాపారం చేస్తున్న సంబంధిత పోలీస్,అగ్నిమాపక,రెవిన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు.బాణాసంచా వ్యాపారులు సంబంధిత అధికారులకు లక్షల్లో ముడుపులు ముట్ట చెప్పినట్లు విమర్శలు వస్తున్నాయి. కంచె చేను మేసినట్లు నిబంధనలను అమలు పర్చవలసిన అధికారులు అడ్డదారులు తొక్కితే అక్రమ వ్యాపారులను అదుపు చేసేది ఎవరని పలువురు ప్రశ్నిస్తున్నారు. నిబంధల ప్రకారం వీధులలో, నివాస ప్రాంతాలలో బాణా సంచా విక్రయించరాదని గ్రామ, పట్టణ శివార్లలోని ఖాళీ ప్రదేశాల్లో మాత్రమే తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలనే నిబంధనలు ఉన్న లెక్కచేయకుండా వ్యాపారులు ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారు. స్టాల్స్ వద్ద అగ్నిమాపక వాహానాన్ని, ప్రతి స్టాల్ దగ్గర 200 లీటర్ల సామర్థ్యం ఉన్న రెండు డ్రమ్ములలో నీటిని ఏర్పాటు చేసుకోవాలని, ఒక్కో దుకాణం దగ్గర ఇసుక నింపిన రెండు బకెట్లు ఉంచుకోవాలని, దుకాణానికి దుకాణానికి మధ్య కనీసం మూడు మీటర్ల దూరం ఉండాలి. 13 ఏళ్ల లోపు పిల్లలకు బాణా సంచా విక్రయించరాదని నిబంధనలన్ని పాటిస్తూ టపాసుల విక్రయానికి లైసెన్స్ పొందేందుకు రూ.500ల చలానాతో ఫైర్ అధికారికి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అనధికారంగా వ్యాపారులు గోడౌన్లలో లక్షల రూపాయల మందుగుండు సామాగ్రిని జనావాసాల్లో ఉంచుతూ అన్ని దుకాణాల మధ్యలో వ్యాపారులు నడుపుతున్నారు. అధికారులు ఎన్ని ఆంక్షలు పెట్టిన యధేచ్ఛగా దంగా కొనసాగుతోంది. మండలంలో ఆరుగురు మాత్రమే బాణాసంచా విక్రయ లైసన్స్‌లు తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నప్పటికి అదనంగా మరో పది దుకాణాలలో అక్రమంగా అమ్మకాలు జరుగుతున్నాయి. ప్రమాదవశాత్తు పేలుడు సంభవించిన తరువాత హడావుడి చేసే అధికారులు బాణాసంచా విక్రయ వ్యాపారులపై సంబంధిత అధికారుల పర్యక్షణ లేకపోవడం విచారకరమని పలువురు ఆరోపిస్తున్నారు.

ఖాళీప్లాట్ల నందు పిచ్చి మొక్కలను తొలగించాలి

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్‌: మున్సిపాలిటి పరిధిలో ఖాళీ ప్లాట్ల నందు ప్లాట్ల యజమానులు పిచ్చి చెట్లు, మొక్కలు లేకుండా చేయాలని మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీ ప్లాట్ల యజమానులు ల్యాండ్ పన్ను కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. లేని యెడల మున్సిపల్ చట్టం 2019 ప్రకారం చట్టపరంగా చర్యలు తీసుకోబడతాయి అన్నారు.

# రెండు గ్రామాల మధ్య ఉన్న దారికి మొరం పోయించిన నిమ్మల శ్రీనివాస్‌గౌడ్





అడ్డగూడూర్ మేజర్ న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల పరిధిలోని వెల్దేవి గ్రామానికి చెందిన నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ తండ్రి మల్లయ్య తన సొంత గ్రామమైన వెల్దేవి నుండి గోవిందాపురం వరకు తన సొంత ఖర్చులతో మట్టి రోడ్డు గుంతలమయమై రైతులు నిత్యం వ్యవసాయ పనులకు రోజువారీగా వస్తు పోతుంటారు. మండల కేంద్రానికి రావడానికి బురదమయమైన రోడ్డుపై వాహనదారులు జారి పడుతుంటారు. ఇలాంటి సమాచారం నిమ్మల శ్రీనివాస్‌కు తెలియజేయడంతో వెంటనే స్పందిస్తూ 60 వేల రూపాయల సొంత ఖర్చులతో వెల్దేవి నుండి గోవిందాపురం (కమ్మగూడెం) పొలిమేర వరకు రోడ్డుకు మొరం పోసి మానవత్వం చాటుకున్నారు. గత రెండు నెలల నుండి అప్పుడప్పుడు కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో రాకపోకలకు ఇబ్బందిగా మారిన దారిని చూసిన కొంతమంది వ్యక్తులు వారికి సమాచారం అందించగా ప్రజాసేవకే నేనున్నానంటూ ముందుకొచ్చిన నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ గ్రామస్తులు రైతులు పలుమార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎంత మొరపెట్టుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు వాపోయారు. ఇంతకు ముందు రైతులు, వ్యవసాయ కూలీలు అటుగా వెళ్లాలంటేనే వెళ్లలేని పరిస్థితి లేకుండా ఉండేది. వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని వడ్ల మార్కెట్‌కు ట్రాక్టర్ యజమానులు గుంతలు, మడుగులు, బురదమయంతో ఉన్న రోడ్డు దారిని చూపి ప్రజలకు భయమేసేదని గుర్తు చేశారు. ఎన్ని ఊర్లు మారిన మా ఊరు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. నిత్యం కూలీలు వ్యవసాయ పనుల కొరకు వస్తూ పోతుంటారని అన్నారు. గ్రామస్తులు, వాహనదారులు వెల్దేవి గ్రామం నుండి మండలానికి పోదామన్నా రోడ్లు సరిగా లేక ఇబ్బంది పడుతున్నామని అన్నారు. వెల్దేవి నుండి మానాయికుంట, వెల్దేవి నుండి అజీంపేట వరకు ఎటు చూసిన రోడ్లతో ఇబ్బందిగా ఉంటుందని గ్రామస్తులు తెలియజేశారు. ఈ సందర్భంగా నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఉన్న ఊరు కన్నతల్లి అనే నినాదం దృష్టిలో పెట్టుకోని మన ఊరికి ఏదో ఒకటి మంచి పని చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చానని అన్నారు. రైతులు, వ్యవసాయ కూలీలు అటుగా వెళ్లే వాహనదారులు ఏలాంటి ప్రమాదాలకు గురి కావద్దనే దృష్టితో 20 ట్రిప్పుల మట్టి మొరం పోసి జెసిబి ద్వారా నేర్పడం జరిగిందని అన్నారు. మేము అడగగానే స్పందించిన నిమ్మల శ్రీనివాస్‌గౌడ్‌కు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మంటిపల్లి రామచంద్రు, గంగయ్య, కోటమర్తి జలందర్, చిలుకూరి అర్జున్, నిర్మల సైదులు, కన్నెబోయిన సత్తయ్య, లోడే యాదగిరి, లోడే రవి, నిమ్మల అంజయ్య, నిమ్మల నరేష్, కోటమర్తి నరేష్, చిలుకూరి అంజయ్య, బోడ వెంకన్న, గ్రామ రైతులు, మహిళలు, కూలీలు, ట్రాక్టర్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నార్కెట్‌పల్లి,మేజర్‌న్యూస్‌: స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధన రాష్ట్ర ప్రభుత్వం తొలగించినందున సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క, పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటాలకు మంగళవారం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో బత్తుల ఉషయ్య, ఐతరాజు యాదయ్య, దూదిమెట్ల సత్తయ్యయాదవ్,( సవంతి వెంకటేశ్వర్లు, సామ కొండల్‌రెడ్డి, ధార యాదయ్య, మేడబోయిన రాంబాబు,రాధారపు భిక్షపతి,చల్లా వాసుదేవ్, సతీష్, దోసపాటి వేణు, మేకల గోపాల్,మాదాసు నరసింహా,మిట్ట శేఖర్‌రెడ్డి, మహేష్, జనగ కనకయ్య, జ్ఞానేశ్వర్‌గిరి, అయిలయ్య, కొమ్మనబోయిన రాజు, ఆరెకట్ల సాంబ శివరావు, నరసింహా,భిక్షమయ్య, సైదులు, గణేష్, శ్రీనివాస్, మహేష్,జానీ,భిక్షం, మేఘనాథ్,నాగరాజు, వెంకన్న,శ్రీనివాస్, లింగయ్య,సుదర్శన్, శ్రీను,రవి, సునీల్,యాదయ్య,నరసింహా పాల్గొన్నారు.

# క్షయరహిత సమాజ నిర్మాణ బాధ్యత ప్రతి ఒక్కరిది



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌: క్షయ రహిత సమాజ నిర్మాణ బాధ్యత ప్రతి ఒక్కరిదని మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్‌నాయక్ అన్నారు. టీబీ ముక్త్‌భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఛాతి ఎక్స్‌రే శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంద ర్భంగా డాక్టర్ వేణుగోపాల్‌నాయక్ మాట్లాడుతూ 2025 నాటికి దేశం మొత్తాన్ని క్షయవ్యాధి రహితంగా మార్చడం టీబీ ముక్త్‌భారత్ లక్ష్యమని తెలియజేశారు. రెండు వారాలకు మించి దగ్గు, బరువు కోల్పోవడం, తేమడలో రక్తజీరలు, రాత్రి వేళలో జ్వరం ఉన్నట్లయితే టీబీగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాల్సిందిగా కోరారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా టీబీ పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరుగుతుందని తెలిపారు. ఛాతి ఎక్స్‌రే శిబిరంలో 162 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా టీబీ కోఆర్డినేటర్ ప్రసాద్, మాధవరెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, సూపర్‌వైజర్ మమత, విజయశ్రీ,వరలక్ష్మి,అలివేలు మంగా,పంచాయతీ కార్యదర్శి చంటి , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీ ఎన్నిక




గరిడేపల్లి,మేజర్‌న్యూస్‌: మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో మంగళవారం కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు ఆధ్వర్యంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మండవ సైదులు, ప్రధాన కార్యదర్శిగా బొల్లేపల్లి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడిగా గుండు శంభయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడి హక్కులు సాధిస్తామని గీత కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియా,పెన్షన్,బైకులు, సేఫ్టీ మోకుల కోసం తమ శక్తివంచన లేకుండా గీత కార్మికుల సంక్షేమం కోసం పాటుపడతామని వారు తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కమిటీకి,మండల కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో తుమ్మల సైదయ్య, జెర్రిపోతుల కృష్ణ, యమగాని వెంకన్న, నర్సింగ్ వెంకన్న, బత్తిని యుగంధర్, బండి తిరుపయ్య, చామకూరి సైదులు, కారింగుల మోహన్, వెంక న్న, బత్తిని నాగేశ్వరరావు, దొంతగాని లక్ష్మయ్య, పెండెం ధనమూర్తి, పోతుల పుల్లయ్య, కొండ నరసయ్య, పోలంపల్లి హుస్సేన్, చామకూరి జానయ్య, బత్తిని సైదులు, పోలంపల్లి సైదులు, రాచకొండ రామనరసయ్య,పోలంపల్లి మల్లయ్య, బత్తిని రాములు, నేలపట్ల భిక్షం, అనంతుల నారాయణ,పోలంపల్లి లక్ష్మయ్య పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగం చిరస్మరణీయం : రాజపేట ఎస్ఐ అనీల్ కుమార్



రాజపేట, మేజర్ న్యూస్: శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా అమరులైన పోలీస్‌ల త్యాగం చిరస్మరణీయమైందని రాజపేట ఎస్ఐ అనీల్ కుమార్ అన్నారు. మంగళవారం పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఎంఐఎఫ్ నేత ఇంజ మహేష్, బీసి సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ఇందిర గాంధీ విగ్రహం నుండి గాంధీ కూడలి వరకు బారీ ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్, మహేష్‌లు మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరుల వారోత్సవాలను జయప్రదం చేయాల్సిన బాధ్యత నేటి సమాజంపై ఉందన్నారు. పోలీస్ అమరవీరుల కుటంబాలను ఆదుకొవాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ చీర మహిపాల్, కానిస్టేబుల్ రాజు నాయక్, మహేష్, యువజన సంఘ నాయకులు గందమల్ల సురేష్. మాంటిస్సోరి అధ్యపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# మహిళ దారుణ హత్య..

▶▶ నడిరోడ్డుపై గొడ్డళ్లు, కత్తులతో నరికిచంపిన గుర్తు తెలియని వ్యక్తులు

▶▶ పోలీసుల అదుపులో నింధితులు..?



సూర్యాపేట ప్రతినిధి, అక్టోబర్21, మేజర్ న్యూస్ : సూర్యాపేట జిల్లాలోని ఆత్మకూర్. ఎస్‌మండల పరిధిలోని ఏపూర్ గ్రామంలో పట్టపగలు ఓ మహిళను గుర్తుతెలియని వ్యక్తులు అతిరికాతకంగా గొడ్డళ్లు, కత్తులతో నరికిచంపిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపూర్‌గ్రామానికి చెందిన కొరివి మల్లయ్య, భిక్షమమ్మ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. భిక్షమమ్మ గ్రామంలో అక్రమ సంబంధం పెట్టుకున్న నేపథ్యంలో ఆమె కుమారులకు నచ్చకపోవడంతో తరచు ఘర్షణలు జరుగుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. కుమారులతో పాటుగా పెద్ద మనుషుల సమక్షంలో గ్రామ శివారులో పంచాయతీ పెట్టి మాట్లాడి వస్తుండగా మర్గమధ్యలోకి రాగానే.. కారులో ఓ నలుగురు వ్యక్తులు వచ్చి భిక్షమమ్మను అతికిరాతకంగా నరికిచంపారు. గ్రామంలో కుమారులు, తల్లి మధ్య జరుగుతున్న ఘర్షణల కారణంగా కుమారులపైనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ సంబంధం పెట్టుకున్న వ్యక్తి అయిన ఈ హత్యకు కారణం అయి ఉండవచ్చని గ్రామస్తులు, పోలీసులు భావిస్తున్నారు. ఇప్పటికే హత్యకు పాల్పడ్డ నింధితులు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్‌లు ఘటనాస్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరిస్తున్నారు. మతురాలికి ఇద్దరు కుమారులు, కుమార్తె, భర్త ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజశేఖర్ తెలిపారు.

# పేటలో ఘనంగా దీపావళి వేడుకలు..







సూర్యాపేట, అక్టోబర్, మేజర్‌న్యూస్: జిల్లా వ్యాప్తంగా నరకచతుర్ధశి దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే తలంటు స్నానాలు చేసి నూతన పట్టువస్త్రాలు ధరించారు. కుటుంబ సమేతంగా ఒకచోట చేరి పాటలు పాడి నివాళులు ఇచ్చిపుచ్చుకున్నారు. ఇంటి గుమ్మాలకు బంతిపూలమాలమాలలు,మామిడి తోరణాలు కట్టి వేడుకలు చేశారు. సాయంత్రం వేళ లక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. రాత్రి నరకాసురున్ని సంహరించిన రోజును పురస్కరించుకుని బాణాసంచా కాల్చారు. సోమవారం దీపావళి సందర్భంగా రెండోరోజు కేదారాశ్వర వ్రతం నిర్వహించారు. నూతనంగా వివాహం అయిన దంపతులు అత్తారింట్లో కేధారేశ్వర వ్రతంలో పాల్గొన్నారు. చీకటి పారదోలి వెలుగులు నింపాలని కోరుతూ ఇంటి ముందు మట్టి ప్రమిదలతో రంగరంగుల నువ్వుల నూనెతో దీపాలు వెలిగించారు. జిల్లా వ్యాప్తంగా కులమతాలకతీతంగా రెండు రోజుల పాటు దీపావళి వేడుకలు నిర్వహించుకున్నారు. బాణాసంచా దుకాణాలు, స్వీటు, పూలదుకాణాల్లో ఎక్కువగా వ్యాపారం జరిగింది. రెండు రోజుల పాటు ఆనందంగా పండుగ చేసుకున్నారు. మహిళలు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

# పోలీస్ అమరవీరుల వారోత్సవాలు




తిరుమలగిరి మేజర్ న్యూస్ : పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా తిరుమలగిరి మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని స్థానిక ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఫాతిమా, కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. అనంతరం పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించి త్యాగదనులను స్మరించు కుందా మంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సైదులు, అబ్దుల్, సంజీవచారి, సైదులు, అంతయ్య, పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాది నివారణ టీకాలు వేయించాలి : పశువైద్యాధికారి డాక్టర్ చంద్రారెడ్డి



రాజపేట, మేజర్ న్యూస్: పాడిరైతులు తమ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాది నివారణ టికాలు వే యించాలని మండల పశువైధ్యాధికారి డాక్టర్ చంద్రారెడ్డి అన్నారు. మండలంలోని జాల గ్రామంలో మంగళవారం జాతీయ ఉచిత గాలికుంటు వ్యాది నివారణ టికాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. పశువుల్లో గాలికుంటు వ్యాది చేత రైతులు ఆర్దికంగా నష్టపొతున్నారని, ఆవు గేదల్లో ఈ వ్యాది వలన పాల ఉత్పత్తి తగ్గి మేత తినక పోవడం, జ్వరంతో బాధపడడం, చుడు గేదెలు, ఆవులు ఈడ్చుకు పొవడం, పనిచేసే ఎద్దులు, కొడెదూడలు, పనిచేసే సామర్థ్యం తగ్గిపొవడం జరుగుతుందన్నారు. రైతు సొదరులందరు పప్పు జాతి పశు గ్రాసాలు సాగు చేసుకున్నట్లైతే ధాణ ఖర్చు తగ్గి పాల ఉత్పత్తి పెరిగి రైతుకు ఆర్థికంగా లాభాదాయకం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది తిప్పర్తి, శ్రీకాంత్, అజయ్ కుమార్, వరణ్, మాజీ సర్పంచ్ గుంటి మధుసుధన్ రెడ్డి పాడి రైతులు పాల్గొన్నారు.

# స్వర్గీయ దామోదర్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డి



తుంగతుర్తి మేజర్ న్యూస్ : ఇటీవల మరణించిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మండల కేంద్రంలోని అతడు నివసించిన స్థలంలో అతని చిత్రపటానికి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దామోదర్‌రెడ్డి కుమారుడైన ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి దామోదర్‌రెడ్డిని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు తంగేళ్ల జితేందర్‌రెడ్డి, పిఆర్‌టియు జిల్లా, డివిజన్, మండల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గృహంలో అయోడైజ్డ్ లవణం వాడాలి



చౌటుప్పల్, మేజర్ న్యూస్: ప్రతి గృహంలో అయోడైజ్డ్ లవణం వాడాలని ప్రాథమిక ఆరొగ్య కేంద్రం వైధ్యదికారి డాక్టర్ సంపత్ సూచించారు. మంగళవారం మండల పరిధి దండుమల్కాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ అయోడిన్ లోపం దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. అయోడిన్ అనేది శరీరానికి అవసరమైన సూక్ష్మ పోషకం ఇది థైరాయిడ్ గ్రంధీ, హృదయ స్పందన రేటు జీవక్రియ శరీరం ఉష్ణోగ్రత కండరాల సంకోచాలు వంటి పలు శారీరక విధులను ప్రభావితం చేసే గ్రందీ అని తెలిపారు. అయోడిన్ లోపం ప్రధానంగా పెరుగుతున్న అభివృద్ధి చెందుతున్న పిల్లలకు ప్రమాదకరం అని తెలిపారు. అయోడైజ్డ్ లవణం అయోడిన్ లోపం ప్రమాదాన్ని తగ్గిస్తుందని ఇది సురక్షితం అని కోరారు. కార్యక్రమంలో సిహేచ్‌ఓ వి మనోహర్, ఎంపిహచ్‌ఈఓ సత్యనారయణ, డిపిసి ఇస్తారి, ఎంపిఏహేచ్‌ఏ సునిత తదితరులు పాల్గొన్నారు.

# అన్న పరబ్రహ్మ స్వరూపం

–ఆర్యవైష్య సంఘం మండల అధ్యక్షులు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్త



చౌటుప్పల్, మేజర్ న్యూస్: అన్న పరబ్రహ్మ స్వరూపం అని ఆర్యవైష్య సంఘం మండల అధ్యక్షులు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్త అన్నారు. పట్టణ కేంద్రంలోని ప్రయాణికుల ప్రాంగణం ఆవరణ ఆర్యవైష్య సంఘం ఆధ్వర్యంలో దీపావళి అమావాస్య పురస్కరించుకొని అన్నా ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమమంలో సోమవరపు సత్తయ్య తడకమళ్ళ శ్రీనివాస్, నీల రమేష్, గజ్జల భాస్కర్, దాచేపల్లి విజయ్, దాజేపల్లి రఘు, కిరణ్, అశోక్, కేదరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రమంత సదర్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

–సహస్ర ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్



చౌటుప్పల్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రలోని యాదవ కటుంబ సభ్యులంద రు గ్రామ గ్రామాన సదర్ ఉత్సవాలు చేపట్టాలని సహస్ర ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ.. ప్రకృతిలో ప్రతి పండుగ పవిత్రమైనదని, సదర్ ఉత్సవం యాదవుల సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని పేర్కొన్నారు. దున్న రాజుల ప్రదర్శన కేవలం వినొదం కాదు, ఇది యాదవ సమాజం కృషి పశు సంరక్షణపై ఉన్న అభిమానం ప్రతిబింబం అని అన్నారు.

# ధాన్యం కోనుగొలు కేంద్రాలు తక్షణమే ప్రారంభించాలి



చౌటుప్పల్, మేజర్ న్యూస్: ధాన్యం కోనుగొలు కేంద్రాలు తక్షణమే ప్రారంభించాలని కోరుతూ రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యుడు బూరుగు కృష్ణ రెడ్డి, స్థానిక ఆర్‌డిఓ వెల్మ శేఖర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కేట్ యందు ధాన్యాన్ని ఆర్‌డిఓ వెల్మ శేఖర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ధాన్యం కొనుగొలు కేంద్రాలల్లో రైతులకు అసౌకర్యాలు లేకుండా చూడాలని ఆర్‌డిఓను కోరారు. కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యుడు బోయ యాదయ్య, రైతు సంఘం ఉపాధ్యక్షులు పడమటి కృష్ణా రెడ్డి, యాదిరెడ్డి, నర్సిరెడ్డి, నర్సింహ, జంగయ్య, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# రజక సంఘ జెండా ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయండి



చౌటుప్పల్, మేజర్ న్యూస్: రజక వృత్తిదారుల సంఘం ఏర్పడి 25 సం॥రాల పూర్తి సందర్భంగా అక్టోబర్ 23న స్థానిక చాకలి ఐలమ్మ విగ్రహం ఎదుట జెండా ఆవిష్కరణ, వృత్తిదారులు ఎదుర్కోంటున్న సమస్యలపై ఆర్‌డిఓ వినతి పత్రం అందించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షులు బాతరాజు యాదగిరి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక షాదిఖానలో రజక సంఘ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో రజక పట్టణ కమిటి అధ్యక్షుడు కానుగు బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి సామకూర యాదయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి మలిగే బాలకృష్ణ , నర్సింహ సాలయ్య, వెంకటేష్ , లక్ష్మినారయణ, మల్లేష్, శివ, లింగస్వామి, అంజయ్య, రాములు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఇతరులకు మంచి చేసే సహాయమే మనకి తోడు నీడ : వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘా రెడ్డి

మునుగోడు,మేజర్ న్యూస్:ఇతరులకు మంచి చేసే సహాయమే మనకి తోడు నీడ ఉంటుందని వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘా రెడ్డి అన్నారు.ఆదివారం రాత్రిమండలంలోని కొంపెల్లి గ్రామానికి చెందిన జీడిమడ్ల ముత్తయ్య (మేస్త్రి) ఇటీవల అనారోగ్యానికి గురై నల్గొండ హాస్పిటల్ లో చికిత్స తీసుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడు.విషయం తెలుసుకున్న ఆయన తన సోదరుడు వెదిరే విజేందర్ రెడ్డి తో కలిసి మెరుగైన వైద్య ఖర్చులు నిమిత్తం రూ.10,000 రూపాయల ఆర్థిక సహాయంను అందజేశారు.అదేవిదంగా పత్తి మిల్లు యాజమాన్యంతో మాట్లాడి ఇంకొక రూ. 10000 రూపాయలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు . కొంపల్లి గ్రామంలో ఏ పేదవాడికి ఆపద వచ్చిన సహాయ సహకారాలు అందిస్తున్న మంచి మనుషులు మేఘ రెడ్డి సోదరులు వెదిరే శ్రీనివాస్ రెడ్డి విజేందర్ రెడ్డిలు అని వారికి కొంపల్లి శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారి చేతులు ఎప్పుడు సహాయ సహకారాలు అందించాలని పలువురు పేర్కొన్నారు.



# సమస్యల పరిష్కారం కోసం పాలకులు పనిచేయాలి


- విమర్శలు మానుకొని అభివృద్ధిపై దృష్టి పెట్టాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు
- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



మిర్యాలగూడ టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాలకులు పనిచేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం సారిక సిపిఎం కార్యాలయంలో నియోజవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పాలకులు ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకోవడం సరైనది కాదన్నారు. మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజాసేవలో మరిచిపోయి తిట్ల పురాణం ఆరోపణలు చేసుకోవడం ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. బాధ్యతగా ఉండి సేవలందించి, రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన పాలకులు వాటిని విస్మరించడం సిగ్గు చేటన్నారు. రాష్ట్రంలో పేద వర్గాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా సొంత ఇల్లు లేక అల్లాడిపోతున్నారని పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సంఘాల నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ఉద్యమాలు చేసి అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఎక్కువ మంది సిపిఎం అభ్యర్థులు గెలిచేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. దీనికోసం కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, ఆయా మండలాల కార్యదర్శులు శశిధర్ రెడ్డి, వినోద నాయక్, రొండి శ్రీనివాస్, జటంగి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, రేమీడాల పరశు రాములు, పోలబోయిన వరలక్ష్మి, అయూబ్, నాయకులు తిరుపతి రామ్మూర్తి, ఎండి అంజద్, దయానంద్, గోవర్ధనా, కరిమున్నిసా తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ ఒకటవ పట్టణ పోలీసులను శాలువాతో సత్కరించిన బంటు కవిత, చిత్రం ఉమా






మిర్యాలగూడ టౌన్ మేజర్ న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా పోలీస్ వారి సేవలను అభినంది స్తు, బీసీ సంక్షేమ సంఘం మహిళా జిల్లా కార్యదర్శి బంటు కవిత, జిల్లా ఎస్సీ మహిళా సంఘం అధ్యక్షురాలు చిత్రం ఉమా ఆధ్వర్యంలో పోలీస్ ఆఫీసర్లకు శాలువాతో సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సీఐ. నాగభూషణం, ఎస్సై. సైదిరెడ్డి, ఎస్సై. ఆమ్రిన్, ఏఎస్ఐ కుంచెం శ్రీనివాస్,, నరసింహ,పోలీస్ ఆఫీసర్లకు శాలువాతో సత్కరించడం జరిగింది.

# కాసులు కురిపిస్తున్న తెల్ల బంగారం...!

**- తెలంగాణ పత్తి ఆంధ్ర బ్లాక్ మార్కెట్ కు తరలింపు...!**
**- గల్లీకో దళారి - నిండా మునుగుతున్న రైతులు...**

మద్రిగూడ, మేజర్ న్యూస్: దళారులకు పత్తి సీజన్ కాసులు కురిపిస్తోంది. దొరికినంతవరకు మార్కెట్ విస్తరింపజేసి అమాయక రైతులే టార్గెట్గా ఈ కేటుగాళ్లు తమ పంజా విసురుతున్నారు. సన్న చిన్నకారు రైతులు ఆరుగాలం కష్టించి పండించిన తెల్ల బంగారాన్ని కొంతమంది పెస్టిసైడ్ రూపంలో ఉన్న దళారులు తక్కువ ధరకే రైతుల దగ్గర నుండి అందిన కాడికి దోచుకుంటున్నారు. అకాల వర్షాల కారణం పత్తి తడిసిపోవడంతో సరైన ఇల్లు స్థలం లేక ఆ అమాయక రైతులు వీరి విసిరిన పంజాకు బలవుతున్నారు. రైతుల చేలుకలకే వెళ్లి లోడ్ చేసుకుని స్టోరేజ్ చేస్తూ ఒక ప్రైవేటు దందాకు తెర లేపారు. మండలంలో గల్లి గల్లీకో దళారి పుట్టుకొచ్చి రైతులను ఆగం పట్టిస్తున్నారు. కొన్ని పెస్టిసైడ్ దుకాణ యజమానులు విత్తనాలు వేసే దగ్గర నుండి రైతులను లైన్లో పెడుతూ అడగకముందే క్రెడిట్ కట్టబెట్టి పత్తిని తమకే అమ్మే విధంగా కండిషన్ పెడుతున్నారు. రైతుల పత్తిని నిల్వ ఉంచకుండా ఇంటి వద్దకు వచ్చేలోపు ఈ దళారులు పత్తిని క్యాచ్ చేస్తున్న పరిస్థితి నెలకొంది. తడిసిన పత్తి అని రైతులకు మాయమాటలు చెప్పి తక్కువకు కొనుగోలు చేసి తెలంగాణ పత్తిని ఆంధ్ర బ్లాక్ మార్కెట్ కు తరలించి లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. ఇదేమిటని రైతులు అడిగే ప్రశ్నలకు బెదిరింపులకు గురి చేస్తున్నట్లు సమాచారం. పత్తి సీజన్ వస్తే చాలు ఈ దళారి వ్యవస్థ చీకటి సామ్రాజ్యంలో లక్షల రూపాయలు గడిస్తున్నారు. ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్న



నేపథ్యంలో రైతులు తొందరపడి దళారుల బారిన పడొద్దని మండల వ్యవసాయ అధికారి సాహస్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కష్టాలలో వైద్య విద్యార్థి



మద్రిగూడ, మేజర్ న్యూస్: మద్రిగూడ మేజర్ గ్రామ పంచాయతీకి చెందిన ఈద గిరి ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన నీట్ ఫలితాల్లో 377వ ర్యాంకు సాధించి ఆసిఫాబాద్ జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు పొందారు. సరస్వతీ కటాక్షం ఉన్న ఆ విద్యార్థికి ఎంబీబీఎస్ మొదటి సంవత్సర నుండే కష్టాలు ఎదురయ్యాయి. హాస్టల్ ఫీజు, పుస్తకాలకు ప్రతి సంవత్సరం లక్షకు పైగా ఖర్చు అవుతుండడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలోకి వెళ్ళింది. విద్యార్థి తండ్రి నరసింహ ఈ మధ్యకాలంలో అనారోగ్యంతో మృతి చెందాడు. తల్లి నరసమ్మ మద్రిగూడ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికురాలుగా పనిచేస్తుంది. దారిద్రరేఖకు దిగువన ఉన్న కుటుంబం పనిచేస్తేనే పూట గడుస్తుంది. అప్పులు తెచ్చి 30 వేల రూపాయలతో కాలేజీకి వెళ్లారు. ఎంబీబీఎస్ పూర్తి చేయడానికి డబ్బులు కావాల్సిన నేపథ్యంలో ఆ కుటుంబం ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తోంది. ఏదేమైనా సరస్వతి కటాక్షం ఉన్న విద్యార్థికి దాతలు ముందుకు రావాలని పలువురు కోరుతున్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణం

**-మహాత్మా జ్యోతి బాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కంకణాల సంధ్యారాణి**
**-జాతీయ స్థాయి పోటీలకు మునుగోడు బీసీ బాలికల గురుకుల విద్యార్థిని వైష్ణవి ఎంపిక**
**-రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో నల్లగొండ జిల్లా బాలికల జట్టుకు తృతీయ స్థానం**



మునుగోడు,మేజర్ న్యూస్:జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా ఉందని మునుగోడు మహాత్మా జ్యోతి బాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కంకణాల సంధ్యారాణి అన్నారు.సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు మైత్రి గ్రౌండ్లో ఇటీవల జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి అండర్ 14 కబడ్డీ టోర్నమెంట్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా బాలికల జట్టు అద్భుత ప్రతిభ కనబర్చి తృతీయ స్థానం సాధించింది.ఈ పోటీల్లో పాల్గొన్న మహాత్మా జ్యోతి బాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాల, మునుగోడుకు చెందిన 8వ తరగతి విద్యార్థిని పి. వైష్ణవి, తన ప్రతిభతో ఆకట్టుకొని అండర్ 14 జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జాతీయ స్థాయి పోటీలకు పోటీపడే విధంగా తీర్చిదిద్దిన పీఈటీలు నాగమణి, విజయలను అభినందించారు.

## బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలేపల్లి యాదయ్య శాలువాతో సన్మానించిన పోలేపల్లి నాగులు



గుర్రంపోడ్ మేజర్ న్యూస్: మంగళవారం రోజున గుర్రం పోడ్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోలేపల్లి యాదయ్య దీపావళి పర్వదినం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన పోలేపల్లి నాగులు , గ్రామ శాఖ అధ్యక్షుడు పోలేపల్లి యాదయ్య మాట్లాడుతూ, గుర్రంపోడు గ్రామ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలంతా దీపాల కాంతులతో మెరిసేను ముంగిళ్ళ సిరి సంపదలతో వర్ధిల్లాలి, సమృద్ధిగా వర్షాలు కృషి పంటలు బాగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని పోలేపల్లి యాదయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో పోలపల్లి నరసింహ, శేఖర్, వినయ్, కార్తీక్ లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు

## కొందరు అధిక వడ్డీ ఇస్తామని ఆశ చూపి మోసానికి పాల్పడుతున్నారు ప్రజల ప్రభాతం ఉండాలి : ఎస్సై మధు




గుర్రంపోడ్ మేజర్ న్యూస్:గుర్రంపోడ్ మండల ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి ఇటీవల కాలంలో అధిక వడ్డీల పేరుతో మరియు ప్రభుత్వం చే రిజిస్టరు కానటువంటి చిట్టీలను నడుపుతూ మరియు డిజిటల్ కరెన్సీ ట్రేడింగ్ పేర్లతో కొందరు మోసగాళ్లు అమాయక ప్రజలకు అత్యాశ చూపించి మోసాలకు పాల్పడుతున్నారు కావున దయచేసి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండి మోసాలకు లోను కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని . గుర్రంపోడు సబ్ ఇన్స్పెక్టర్ పసుపులేటి

## గోవిజ్ఞాన పరీక్షల్లో ప్రథమ బహుమతి పొందిన సేక్రెడ్ హార్ట్ విద్యార్థులు

మోత్కూర్, మేజర్ న్యూస్: యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయిలో వివిధ పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన గో విజ్ఞాన పరీక్షలో స్థానిక సేక్రెడ్ హార్ట్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనభరిచి ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులను డిఇఓ కె సత్యనారాయణ చేతుల మీదుగా అందుకున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ ఎం తానయ్య మంగళవారం విలేకరులకు తెలిపారు. బి నీత శ్రీ ప్రథమ, ఎం సంజన ద్వితీయ, బి జ్ఞానప్రియ రాణి తృతీయ,సిహెచ్ తరుణ్ కన్సోలేషన్ బహుమతులను పొందినట్లు తెలిపారు. కన్సోలేషన్ బహుమతి సిహెచ్ తరుణ్ ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించారు.



## నడిరోడ్డు పైన బాణాసంచ విక్రయం... - రక్షణ చర్యలు శూన్యం..

### -బాణసంచావిక్రయాలకు అనుమతులు ఉన్నట్లా లేనట్లా...



నాగార్జునసాగర్ (మేజర్ న్యూస్) బాణసంచా విక్రయాలకు అనుమతులు తప్పనిసరి అని, అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేసి అమ్మకాలు సాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజేస్తున్నా అధికారుల మాటలు లెక్క చేయకుండా నందికొండ మున్సిపాలిటీలోని స్థానిక హిల్ కాలనీ, పైలాన్ కాలనీలో నడిరోడ్డు పైన టెంట్లు వేసి మరి విక్రయాలు కొనసాగిస్తున్నారు.బాణసంచా విక్రయాలకు అనుమతి లేకుండానే వ్యాపారం, కొనసాగిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. లక్షల రూపాయల విలువ చేసే బాణసంచా నిల్వ చేసి అధికారులను మచ్చిక చేసుకొని గుట్టుచప్పుడు కాకుండా వ్యాపారం కొనసాగిస్తారని సమాచారం. బాణాసంచా విక్రయం అనేది సంబంధిత శాఖ అధికారుల అనుమతి తీసుకుని ఊరి చివర ఒక ప్రాంతాన్ని ఎన్నుకుని ఆ ప్రాంతంలో అమ్మకాలు సాగించాల్సి ఉంది కానీ నందికొండ మున్సిపాలిటీలో వ్యాపారస్తులు అవేవీ మాకు పట్టవు అన్నట్లు నడి రోడ్లపైనే టెంట్లు వేసి మరీ విక్రయాలు సాగిస్తూ ఉంటే పొరపాటున ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే దానికి ఏ అధికారి బాధ్యత వహిస్తారని స్థానిక అధికారులు ఆ ప్రమాద కరమైన బాణాసంచాలు విక్రయించే వ్యాపారులకుఅండదండగా ఉంటారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఐదు కేజీల బరువైన బాణసంచా నిల్వ చేసుకునేందుకు ఎటువంటి అనుమతులు అక్కర్లేదు. అంతకు మించితే కచ్చితంగా పోలీసులు, అగ్నిమాపక, విపత్తు నిర్వహణ శాఖల నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. మున్సిపాలిటీలో అక్రమ బాణాసంచా విక్రయం జరుగుతుందా లేక అన్ని రకాల అనుమతులతోనే వ్యాపారం కొనసాగిస్తున్నారా అనేది అధికారులు తెచ్చాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## మున్సిపల్ కార్మికులకు సన్మాన



చిట్యాల-మేజర్ న్యూస్ :తెలంగాణ సంస్కృతి, ఆతిథ్య పరంపరకు ప్రతీక%శీ%గా నిలిచే "అలాయ్ బలాయ్ " కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపల్ కార్మికులతో నిర్వహించామని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ అన్నారు. ఆయన నివాసంలో సతీమణి కూనూరు సాత్విక గౌడ్, కూతురు క్లింకార తో కలిసి 50 మంది మున్సిపల్ కార్మికులను గౌరవప్రదంగా శాలువాలతో సన్మానించారు. కార్మికులకు నూతన దుస్తులు కోసం ఇరవై ఐదు వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉద్యమ నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్ మాట్లాడుతూ ఇది కేవలం సన్మానం మాత్రమే కాకుండా, రోజూ పట్టణ పరిశుభ్రత కోసం కష్టపడే వారి సేవను గుర్తిస్తూ కృతజ్ఞత తెలపడం అన్నారు. మున్సిపల్ కార్మికులు ప్రజారోగ్య,పట్టణ సౌందర్యానికి శిల్పీలు మున్సిపల్ కార్మికులే. వారి త్యాగం, కష్టం వల్లే ప్రజలకు శుభ్రమైన పరిసరాలు అందుతున్నాయి" అని కార్మికుల సేవలను కొనియాడారు. ఈ సందర్బంగా మున్సిపల్ కార్మిక సంఘ%శీ% రాష్ట్ర కార్య వర్గ సభ్యులు పాల లక్ష్మయ్య, జడల నర్సింహా యాదవ్ మాట్లడూతూ"మా శ్రమను గుర్తించినందుకు ఇది మా జీవితంలో మరపురాని రోజు" అన్నారు.. తెలంగాణ మలి దశ ఉద్యమ నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్ సాత్విక దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. మమ్మల్ని ఏ నాయకుడు గుర్తించలేదని ప్రతి సంవత్సరం గుర్తిస్తున్న ఏకేక నాయకుడు సంజయ్ దాస్ గౌడ్ మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో జడల నర్సింహా యాదవ్, పాల లక్ష్మయ్య, మేడియాదయ్య,బొడ్డు యాదయ్య,పోలే సైదులు, రుద్రవరం మల్లేష్ , చిత్రగంటి ప్రణీత్ , పోకల ముత్తయ్య,మేడి శేఖర్ , రుద్రవరం నరసింహ , మీసాల కిషన్ , మేడి సైదులు , జిట్ట నరేష్, జిట్ట వెంకన్న ,పన్నాల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జానారెడ్డి, ఎమ్మెల్యే జయవీర్ రెడ్డిని కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన రాజా రమేష్



హాలియా మేజర్ న్యూస్ : హైదరాబాద్ లో పెద్దలు జానా రెడ్డి ని మరియు నాగార్జున సాగర్ యంగ్ అండ్ డైనమిక్ MLA కుందురు జైవీర్ రెడ్డి ని వారి నివాసములో కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన నల్గొండ జిల్లా మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్,నాగార్జున సాగర్ ST సెల్ అధ్యక్షులు dr . పాండు నాయక్, రాజా శేఖర్ యాదవ్ పాల్గొన్నారు.


## వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### నల్గొండ డిఎంహెచ్వో డాక్టర్ పుట్ల. శ్రీనివాస్..



చింతపల్లి మేజర్ న్యూస్ . జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (%ణవీనూ%) డా. పుట్ల .శ్రీనివాస్ వింజమూరు పల్లె దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జనరల్ ఓ పి, గర్భిణి స్త్రీల వివరాలు, హై రిస్క్ కేసుల డేటా,ఫీవర్ కేసులు , ఇతర సంబంధిత రికార్డులను పరిశీలించారు. డెంగ్యూ, మలేరియా కోసం అందుబాటులో ఉన్న ఆర్ . డి.టి కిట్ల నిల్వలను పరిశీలించారు.సీజనల్ వ్యాధుల దృష్ట్యా సబ్ సెంటర్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ లు డాక్టర్. కేసరవి , డాక్టర్ కళ్యాణ చక్రవర్తి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.శ్రీదేవి, వింజమూరు ఎం.ఎల్.హెచ్ పి. అమీనా యస్మీన్ ఖాన్ , సూపర్వైసర్ ,ఆశ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నిండు గర్భావతిని కుల దురహంకార హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి : కేవీపీస్ జిల్లా అధ్యక్షులు డిమాండ్



హాలియా మేజర్ న్యూస్ : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలం గేర్రె గ్రామంలో తన కుమారుడు గిరిజన యువతిని కులాంతర వివాహం చేసుకున్నాడని కోడలు 9 నెలల నిండు గర్భావతి తలండి శ్రావణి రాణిని అత్యంత క్రూరంగా హత్య గావించిన శివార్ల సత్తయ్యను కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను డిమాండ్ చేశారు మంగళవారం హాలియా లో ఒక ప్రకటన విడుదల చేశారు,ఈసందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను మాట్లాడుతూ తలండి శ్రావణి రాణి ఎదురు ఇంట్లో ఉంటున్న శివార్ల శేఖర్ ను ఏడాది క్రితం కులాంతర వివాహం చేసుకుంది తన కుమారుడు శేఖర్ శ్రావణి రాణిని వదిలేసి రావాలని ఆమె ఒక గిరిజన మహిళా కులం తక్కువ మహిళ కాబట్టి తక్షణమే వదిలేయాలని పలుమార్లు కొడుకును బెదిరించాడు అయినా ప్పటికీ శేఖర్ శ్రావణి రాణితోటే ఉంటూ ఆమె తల్లి ఇంట్లోనే నివాసం ఉంటున్నారు శ్రావణి రాణి కుటుంబ సభ్యులు లేని సమయంలో చూసిన శేఖర్ తండ్రి సత్తయ్య అత్యంత క్రూరంగా గొడ్డలితో నరికి చంపాడు నిండు గర్భవతి అనే కనీస మానవీయ కోణాన్ని కూడా విస్మరించి హత్యగావించాడు రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు రోజురోజుకీ పెరిగిపోతున్నప్పటికీ రేవంత్ రెడ్డి సర్కార్ కులాంతర వివాహితులకు రక్షణ చట్టం చేయడంలో ఘోరంగా విఫలమవుతుందని అన్నారు, కుల దురహంకార హత్యలన్ని ప్రభుత్వ హత్యలుగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు, ఆమెను హత్య చేసిన సత్తయ్య తన కుమారుడు కుమార్, కోడలు కవిత ఈ హత్యలో పాత్రధారులందరిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు కులాంతర వివాహిత రక్షణ చట్టం చేయడం ద్వారా కుల దురహంకారహత్యలను నివారించడానికి ప్రయత్నించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కుల దూరహంకారహత్యను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దుబ్బ రాంబాబు, కేతేపల్లి మురళి, కేతేపల్లి ప్రసాద్, కొండల్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం



నాగారం(మేజర్ న్యూస్)అక్టోబర్ 21వర్ధమానుకోట గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం సందర్బంగా మంగళవారం 56 తెల్ల పశువులకు 40 నల్ల పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగినది.

గ్రామంలో జరుగుతున్న ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా సహాయ సంచాలకులు డాక్టర్ బి వెంకన్న అకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమం గురించి రైతుల నుండి వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. అదేవిదంగా బుధవారం రోజున పసునూరు గ్రామంలో ఉన్న పశు వైద్యశాల నందు ఉచిత పశువైద్య శిబిరము జరుగుతున్నదని,ఈ ఉచిత పశు వైద్య శిబిరంలో గేదెలు,ఆవులకు , 3నెలలు పైబడిన పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి రాకుండా టీకాలు వేయడం జరుగుతుందని,చూడి పశువులకు పాలిచ్చే పశువులకు కూడా గాలికుంటు వ్యాధి రాకుండా టీకాలు వేయడం జరుగుతుందని రైతులు తమ పశువులను పశు వైద్యశాలకు ఉదయం 8 గంటలకు తీసుకొని రావాల్సిందిగా జిల్లా సహాయ సంచాలకులు డా.బి వెంకన్న రైతులను కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో రైతులు నక్క వెంకటయ్య ,కృష్ణ, సోమయ్య ,సోమ నరసయ్య మరియు మండల పశువైద్య అధికారి డాక్టర్ బత్తుల రవి,తదితర సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో పాల్గొనండి - ఈనెల 25 తో ముగియనున్న సర్వే : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

నల్గొండ జిల్లా బ్యూరో : తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని, ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల నుండి పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వేను చేపట్టిందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ లో సందర్శించి ప్రతీ ఒక్కరు తమ సలహాలు , సూచనలను అందించాల్సిందిగా ఆమె కోరారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో... పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి ..

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి







నల్గొండ జిల్లా బ్యూరో : పోలీస్ అమరవీరుల త్యాగాన్ని స్మరిస్తూ అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం అధికారులు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘన నివాళులు అర్పించారు. అక్టోబర్ 21 అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారి త్యాగాలను గుర్తు చేసుకుంటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హాజరై అమర వీరుల స్తూపం వద్ద అమరవీరుల కుటుంబ సభ్యులు,పోలీస్ అధికారులతో పుష్పగుచ్చాలతో నివాళలర్పించిన అనంతరం అమరవీరుల కుటుంబాలకు పరామర్శించి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ పోలీస్ శాఖ దేశంలోనే శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజా రక్షణకు విది నిర్వహణలో తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారని అన్నారు.ప్రాణ త్యాగాలతో పాటు ఎటువంటి సెలవులు లేకుండా ప్రజల రక్షణే ధ్యేయంగా పని చేయడం చాలా గొప్ప విషయం అని అన్నారు.ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా ఎందరో అమరులయ్యారని వారి త్యాగాలు మరవలేనివి అన్నారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన అనుమతులు ఇవ్వడం జరిగిందనీ, ఇప్పటి వరకు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుంటూ నాలుగు ఖాళీలను గుర్తించడం జరిగిందని తెలిపారు. పోలీస్ అమరవీరుల స్మృతి ఎల్లప్పుడు గుర్తు చేసుకుంటూ వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ జిల్లా ప్రభుత్వ యంత్రాంగం అండగా ఉంటామని తెలిపారు.

జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శాంతి భద్రతల పరిరక్షణకు విది నిర్వహణలో ఎంతో మంది అమరులవుతున్నారనీ, వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 అమరవీరుల స్మారక దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు.

ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా విది నిర్వహణలో సంఘ విద్రోహ శక్తులతో పోరాడి 191 మంది పోలీసులు అమరులైనారనీ, వారిలో మన తెలంగాణ రాష్ట్రంలో ఐదుగురు ఉన్నారని తెలిపారు. ఎందరో పోలీస్ సిబ్బంది తమ అమూల్యమైన ప్రాణాలను లెక్కచేయకుండా విధి నిర్వాహణలో వారి ప్రాణాలను త్యాగం చేయడం జరిగిందని అన్నారు. వారి త్యాగం వలనే నేడు శాంతియుత వాతవరణం నెలకొన్నదని, ప్రజలు కూడా శాంతి యుతంగా ఉంటున్నారని, వారి త్యాగాలు మరవలేనివి అన్నారు. పోలీసులు శాంతి భద్రత పరిరక్షణ లో నిత్యం పోరాటం చేస్తున్నారని, మన జిల్లా లో ఇప్పటి వరకు 15 మంది విది నిర్వహణ అమరులైనారని అమరవీరులైన కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని అన్నారు. ఈ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం అక్టోబర్ 21%ర్% (పోలీస్ ఫ్లాగ్ డే) ను పురస్కరించుకొని జిల్లా లో అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో నేటి నుండి ఈ నెల 31వ తేది వరకు వివిధ కార్యక్రమాలు పోలీస్ ఓపెన్ హౌస్,మెగా రక్తదాన శిబిరాలు, షార్ట్ ఫిలిం, ఫోటోగ్రఫీ పోటీలు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు,సైకిల్ ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అమిత్ నారాయణ, అడిషనల్ ఎస్పి రమేష్, యస్.బి డీఎస్పీ మల్లారెడ్డి నల్లగొండ డిఎస్పీ కొలను శివరాం రెడ్డి,ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, సిఐలు రాఘవ రావు, రాము,మహా లక్ష్మయ్య, రాజశేఖర్ రెడ్డి, రఘువీర్ రెడ్డి,శ్రీను నాయక్, సురేష్,చంద్ర శేఖర్ రెడ్డి, ఆర్.ఐ లు సంతోష్, శ్రీను, హరిబాబు, సూరప్ప నాయుడు,నరసింహ ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు,పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 25న హుజూర్ నగర్‌లో...

## మెగా జాబు మేళా : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




నల్గొండ జిల్లా బ్యూరో : ఈనెల 25న సూర్యాపేట జిల్లా, హుజూర్నగర్ లో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాకు నల్గొండ జిల్లా నుండి నిర్దేశిత సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. జాబ్ మేళా పై మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం,ఎన్ జి కళాశాల, లో విద్యార్థులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ఆమె సూచించారు.

మంగళవారం ఆమె ఈ నెల 25 న హుజూర్నగర్ లో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా పై సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.

హుజూర్నగర్ లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వెనక వైపున ఉన్న పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఈ నెల 25 న ఉదయం 8 గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించే మెగా జాబ్ మేళాకు సుమారు 150 కంపెనీలు 3000 నుండి 5000 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రానున్నాయని తెలిపారు .ఎస్ఎస్ సి, ఇంటర్ ,ఐటిఐ ,డిప్లమా, డిగ్రీ, ఎంబీఏ, బిటెక్ ,పీజీ, ఫార్మసీ ఉత్తేర్ణులైన , 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయసు ఉన్న నిరుద్యోగ యువత 5 రేజ్యూమ్ కాపీలు,2 కలర్ పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు,ధ్రువ పత్రాలతో ఈ జాబ్ మేళాకు హాజరు కావచ్చని ఆమె వెల్లడించారు. క్యూ ఆర్ కోడ్ ద్వారా జాబ్ మేళా కు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు.జాబ్ మేళాకు వచ్చే వారికి పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ పక్కన ఉన్న స్వర్ణ వేదిక ఫంక్షన్ హాలులో టిఫిన్ ,భోజన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళాకు జిల్లా తరపున నిర్దేశించిన సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యేలా చూడాలని అన్నారు. జాబ్ మేళాకు సంబంధించి న పబ్లిసిటీ మెటీరియల్ జిల్లాలోని అన్ని ప్రాంతాలలో, ముఖ్యమైన ప్రదేశాలలో అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని చెప్పారు. రెవెన్యూ అదనపు కలెక్టర్. జె. శ్రీనివాస్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్, సతీష్, ఎన్ జి కళాశాల ప్రిన్సిపల్, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్, డీఈవో తదితరులు మాట్లాడారు

# ఘనంగా దీపావళి వేడుకలు



చింతపల్లి మేజర్ న్యూస్. చింతపల్లి మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో ప్రజలు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. సోమవారము ఉదయము ప్రతి ఇంటిలో దీపాలు వెలిగించి లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం నోములు నోముకున్నారు. సోమవారము మంగళవారము బాణాసంచా కాల్చారు. మహిళలు పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. దీపావళి పండుగ సందర్భంగా గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొన్నది. దీపావళి సందర్భంగా నూతన వస్త్రాలు ధరించి ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయాలకు భక్తులు పోటెత్తారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని దేవరకొండ ఎమ్మెల్యే .నేనావత్ .బాలు నాయక్ అన్నారు. దీపావళి సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మాజీ ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్ ,మాజీ జెడ్పిటిసి కంకణాల. ప్రవీణ వెంకటరెడ్డి దంపతులు, ఆలయ కమిటీ చైర్మన్ ఊరే .లక్ష్మణ్ శ్రీదేవి దంపతులు , ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వందనపు .ఆంజనేయులు, అధికారులు,, వివిధ పార్టీల నాయకులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు, ఆలయ కమిటీ చైర్మన్ లు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, వర్తక సంఘం నాయకులు , మాల్ శ్రీ పద్మావతి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ .దేప.సందీప్ రెడ్డి, లౌక్య హాస్పిటల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్స్. తెరటిపల్లి .వెంకటయ్య, డాక్టర్ లౌక్య, డాక్టర్ రాజేష్ , లైఫ్ స్టార్ హాస్పిటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ . వినోద్ ,చింతపల్లి మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. గోడకొండ్ల, వీటి నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మల్లోజు.జగన్ శైలజ దంపతులు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పోలీసుల కృషి

**- ఏసిపి శ్రీనివాస్ నాయుడు , రూరల్ సీఐ శంకర్ గౌడ్ - గుట్ట ప్రింటు మీడియా యూనియన్ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులు**



యాదగిరిగుట్ట మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పోలీసులు కృషి చేస్తున్నారని , సమాజ శ్రేయస్సు కోసం పోలీసులు నిరంతరం జీవితాన్ని అంకితం చేసి పనిచేస్తున్నారని యాదగిరిగుట్ట ఏసిపి శ్రీనివాస్ నాయుడు , రూరల్ సిఐ శంకర్ గౌడ్ అన్నారు . పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం యాదగిరిగుట్ట లో యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీసు అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన ఏసిపి శ్రీనివాస్ నాయుడు, రూరల్ సీఐ శంకర్ గౌడ్ లు మాట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతల విషయంలో పోలీసులది కీలకపాత్ర అని అన్నారు. పోలీసులకు అన్ని వర్గాల వారు, ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ అనేకమంది పోలీసులు విధి నిర్వహణలో అమరులు అయ్యారని, వారి త్యాగాలు మరువలేనివని అన్నారు. యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ గౌరవ అధ్యక్షులు కళ్లెం సంపత్, అధ్యక్షులు బూడిద శ్రీహరి మాట్లాడుతూ పోలీసుల త్యాగాలు మరువలేనివని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలను ఫణంగా పెట్టి పోలీసులు పనిచేస్తున్నారని , వారి సేవలను కొనియాడారు . అనేక మంది పోలీసులు తమ జీవితాలను ప్రజల కోసం త్యాగం చేశారని అన్నారు. పోలీసులకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని , అన్ని వర్గాల ప్రజలు అండగా ఉండాలని వారు పిలుపునిచ్చారు . సమాజంలో శాంతి సామరస్యాలు వెల్లి విరిసేలా పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి అని అన్నారు . ప్రతి సంవత్సరం వారిని స్మరించుకోవడంతోపాటు, వారి ఆశయ సాధనకు అంకితమై ప్రతి ఒక్కరం పని చేయాలని అన్నారు. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల స్థూపం చిత్రపటానికి యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ జర్నలిస్టులు, పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . పోలీసు అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారికి నివాళిగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై యాదయ్య ఇతర పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందితో పాటు యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ గౌరవ అధ్యక్షులు కళ్లెం సంపత్ , యూనియన్ అధ్యక్షులు బూడిద శ్రీహరి, వర్కింగ్ ప్రెసిడెంట్ లు సిహెచ్ శేఖర్ , ఆకుల గిరిబాబు , ఉపాధ్యక్షులు పుట్ట హనుమంత్, సోలాపూర్ వెంకటేష్ , ప్రధాన కార్యదర్శి ఇండ్ల మచ్చేందర్ , సెక్రటరీ జనరల్ ఏలూరి విక్రమ్ , కోశాధికారులు ఆరుట్ల కిషోర్ కుమార్, దంగు నరేందర్, ప్రచార కార్యదర్శి మొగిలిపాక కనకరాజు, సంయుక్త కార్యదర్శులు కొల్ల సందీప్ రెడ్డి , బి అమర్నాథ్ , కార్యవర్గ సభ్యులు క్రాంతి, సుక్కల సంజీవ, శిఖ సాయి కిషోర్ , కర్రే గణేష్ , మీస వెంకటేష్, ఒరుగంటి శివకుమార్ , బూడిద బలరాం తదితరులు పాల్గొన్నారు.